## కలెక్టరేట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి

**-జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్**

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

అంతాయిపల్లి గ్రామ పరిధిలో జిల్లా నూతన కలెక్టరేట్ భవన నిర్మాణంలో ఎస్సీ,బిసిలు భూములు కోల్పోవటం జరిగిందని బాధితులకు న్యాయం చేయాలని మంత్రి మల్లారెడ్డిని జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, పలువురు బాధితులు కలిసి కోరారు. మంగళవారం మంత్రి నివాసంకు వారు వెళ్లి వినతిపత్రం అందజేశారు. అంతాయిపల్లిలోని సర్వేనెంబరు 87లో 52ఎకరాల 20గుంటల భూమి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణం కోసం ఎస్సీ,బిసిలకు చెందిన రైతుల భూములు తీసుకున్నారని, ఇంత వరకు బాధితులకు న్యాయం చేయలేని, డబుల్ బెడ్‌రూమ ఇండ్లు ఇవ్వాలని, గ్యాప్ ఏరియా సర్వేనెంబరు 133లో ఇళ్లస్థలాలకు కేటాయించాలని డిజి సాయిలుగౌడ్ కోరారు. దీనికి మంత్రి స్పందించి భూనిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# జాతీయ గీతం

## జనగణమనతో మారుమోగింది



ఘట్‌కేసర్ ఓఆర్ఆర్-బైపాస్ చౌరస్తాలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, ఆగష్టు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో మంగళవారం సాముహిక జాతీయ గీతాలాపన ఉత్సాహంగా జరిగింది. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు జనగణమన పాడి దేశభక్తిని చాటారు. హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి (163)పై పదినిముషాల ముందుగా అంబులెన్సులను మినహాయించి పోలీసులు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పలు పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో చౌరస్తాలకు చేరుకున్నారు. మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు భారీ జాతీయ పతాకాన్ని రహదారి మధ్యలో ప్రదర్శించి నినాదాలు చేశారు. సరిగ్గా ఉదయం 11:30 డిజే ద్వారా జాతీయగీతాన్ని మొదలు పెట్టగా అందరూ కలిసి జనగణమనను ఆలపించారు. పట్టణంలోని దుకాణాలు, హోటళ్లు, బ్యాంకులు, విద్యాసంస్థలు, కార్యాలయాల్లో అందరూ జాతీయ గీతాన్ని పాడారు. ఘట్‌కేసర్ సీఐ చంద్రబాబు, ట్రాఫిక్ విభాగం సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ ఎం.శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జడ్పీసీఈఓ బి.దేవసహాయం, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి, ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.పావని జంగయ్య యాదవ్, కమీషనర్ ఎన్.వసంత, ఎంపిడిఓ వై.అరుణ, నయబ్ తహాశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ పి.మాధవరెడ్డి, మేనేజర్ ఎం.అంజిరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కె.అంజిరెడ్డి, మాజీ ఎంపిపి బి.శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి కె.శోభారాణి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు వి.హనుమాన్, మండలశాఖ అధ్యక్షులు సిహెచ్.ప్రవీణ్‌రావు, మండల టిడిపి అధ్యక్షులు వి.సంజీవగౌడ్, మాజీ ఎంపిటిసిలు ఎన్.రమేశ్, కె.కరుణాకర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### కీసరలో

**కీసర, ఆగష్టు 16, ప్రభాతవార్త:** కీసరలో మంగళవారం సాముహిక జనగణమన గీతాలాపాన ఘనంగా జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కీసర చౌరస్తాలో ఉదయం 11:30 గంటలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు సాముహికంగా జాతీయగీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా రోడ్డుపై పోలీసులు ట్రాఫిక్‌ను నిలిపివేయగా అందరూ జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ జనగణమన పాడారు. ఈకార్యక్రమంలో కీసర డివిజన్ ఆర్‌డిఓ రవి, ఎంపిపి ఇందిరలక్ష్మీనారాయణ, ఎంపిడిఓ పద్మావతి, సర్పంచ్ మాధురి, ఎంపిటిసి నారాయణశర్మ, ఉపసర్పంచ్ లక్ష్మణ్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కీసర చౌరస్తాలో జరిగిన సాముహిక జనగణమన గీతాలాపానలో పాల్గొన్న ఆర్‌డిఓ రవి, ఎంపిడిఓ పద్మావతి తదితరులు



# కెసిఆర్ సభ సక్సెస్

**-భారీగా తరలివచ్చిన జనం**

**-వేద మంత్రోశ్చరణలతో నూతన కలెక్టరేట్ ప్రారంభించిన సిఎం కెసిఆర్**

**-కలెక్టర్ నిఖిలను కలెక్టర్ సీటులో కూర్చోబెట్టి ఆశీర్వచనం చేసిన సిఎం**

**వికారాబాద్/తాండూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త ః**
సీఎం కేసీఆర్ సభ విజయవంతం అయ్యింది. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి వద్ద నిర్వహించిన కేసీఆర్ బహిరంగ సభకు జిల్లాలోని కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 3.18 గంటలకు సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ ద్వారా చేరుకున్నారు. తదనంతరం హెలిప్యాడ్ వద్ద నుంచి పట్టణంలోని ఎల్ఐసీ ఆఫీసు ముందు ఉన్న లాలగూడ కాలనీ వద్ద నిర్మించి టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అక్కడి నుంచి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసానికి చేరుకుని తేనేటి విందు స్వీకరించారు. ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు సీఎం కేసీఆర్‌కు జ్ఞాపికను అందజేశారు. అక్కడి నుంచి నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాయానికి చేరుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి వేధ మంత్రోశ్చరణల మధ్య కలెక్టర్ కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించారు. అన్ని మతాల మత పెద్దలతో సైతం ప్రార్థనలు చేయించి కలెక్టర్ కార్యాలయంలోకి సీఎం కేసీఆర్, మంత్రి సబితారెడ్డి, కలెక్టర్ నిఖిల నూతన కలెక్టరేట్‌లోకి అడుగుపెట్టారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య కలెక్టర్ నిఖిలను కలెక్టర్ సీటు లో కూర్చోబెట్టి ఆశీర్వచనం చేశారు. తదనంతరం కలెక్టర్ నిఖిల, ప్రభుత్వ ప్రభుధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ లు సీఎం కేసీఆర్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మెడికల్ కళాశాలకు శంఖుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో సంక్షిప్తంగా సీఎం కేసీఆర్ ముచ్చటించారు. అక్కడి నుంచి కలెక్టర్ కార్యాలయ ఆవరణ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సాయంత్రం 5 గంటలకు చేరుకున్నారు. అధ్యక్ష ఉపన్యాసం స్థానిక ఎమ్మెల్యే చేశారు. మరో నిమిషం పాటు విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఉపన్యసించారు. తదనంతరం సీఎం కేసీఆర్ దాదాపు 35 నిమిషాల పాటు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ సీటులో కలెక్టర్ నిఖిలను కూర్చోబెట్టి ఆశీర్చనం చేస్తున్న సీఎం కేసీఆర్, ఇతర ప్రముఖులు



నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్

## ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

**కొందుర్గు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :**
మండల కేంద్రంలో గల ఎల్లమ్మ తల్లి దేవతకు మంగళవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో సప్రాదాయ పద్దతిలో ఘనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా గీతా కార్మికులు వారి వృత్తి పరమైన సంప్రదాయ వేషదారణ ధరించి గటం ఎత్తుకొని పోతురాజుల విన్యాసాలు ముందువెళ్లగా దేవాలయానికి చేరుకొని అమ్మవారికి సాకా పోసి మొక్కుబడిని తీర్చుకున్నారు. ఆనంతరం మహిళమణులు బోనాలు ఎత్తుకొని ర్యాలీగా వచ్చి అమ్మవారి చుట్టు ప్రదక్షణలు చేసి భోనంలో నుంచి నైవేధ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఆదిలక్ష్మీ, వైఎస్ ఎంపీపీ రాజేష్‌పేట్, గౌడ సంఘం నాయకులు లక్ష్మయ్యగౌడ్, రాములుగౌడ్, జగదీశ్వర్‌గౌడ్, విలేకరి కృష్ణయ్యగౌడ్, అమృతయ్యగౌడ్, ఈశ్వరయ్యగౌడ్, నందీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య అధికారిపై చర్యలు తీసుకుంటాం

**-పశువైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంజిలప్ప**



విలేకరులతో మాట్లాడుతున్న పశువైద్యశాఖ జిల్లా అంజిలప్ప

**షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
స్వాతంత్ర్య దినోత్సవానికి డుమ్మాకొట్టిన షాబాద్ పశువైద్య అధికారిపై చర్యలు తీసుకుంటామని పశువైద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంజిలప్ప తెలిపారు. స్వాతంత్ర్య దినోత స్వాన్ని పట్టించుకోని పశువైద్యాధికారి అనే శీరి ్షకపై సోమవారం ప్రభాతవార్తలో రావడంతో పశువైద్యశాఖ ఏడీ విజయ్‌కుమార్‌లతో కలిసి మంగళ వారం షాబాద్ పశువైద్యశాలను సందర్శించారు. ఈసందర్భంగా హాజరు రిజిస్టర్‌ల ను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... షాబాద్ పశువైద్యురాలు డాక్టర్ స్రవంతి విధులకు హాజరుకాకున్నా స్వతంత్ర్య దినోత్సవం రోజున హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసిందన్నారు. ఆసుపత్రి సిబ్బందిని నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకున్నట్టు తెలిపారు. శాఖ డైరెక్టర్ పశువైద్యశాఖ డైరెక్టర్ రాంచెందర్‌రావు ఆదేశాల మేరకు వైద్యురాలు స్రవంతికి మెమో జారీ చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్లక్ష్యం చేయడంతో పాటు ఉన్నత అధికారులను సైతం తప్పుదోవ పట్టించడంపై తీవ్ర చర్యలుంటాయన్నారు. వైద్యురాలిపై గతంలో సైతం రైతుల నుండి చాలా ఫిర్యాదు వచ్చాయన్నారు. వైద్యురాలి స్రవంతి వివరణ తీసుకుని శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంబడి రేగడిదోస్వాడ వైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

**-భారీ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 16, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని సిఎం కెసిఆర్ బుధవారం మధ్యాహ్నం 3గంటలకు విచ్చేసి ప్రారంభిస్తున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో నిర్మించిన జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభిస్తున్నందున అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. నూతన కలెక్టరేట్‌లోని పలు శాఖల విభాగాల కార్యాలయాలను సిద్ధం చేశారు. సిఎం రాక సందర్భంగ భారీ ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. బహిరంగ సభ వేదిక, ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. అన్ని ఏర్పాట్ల విషయంపై జిల్లా కలెక్టర్ హరీశ్ మంగళవారం సందర్శించి సమీక్షించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సందర్శించి పోలీసుబందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. డిసిపి సందీప్, పలువురు పోలీసు ఉన్నతాధికారులు కూడ సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగ విధులు నిర్వహించాలని కలెక్టర్ హరీశ్ సూచించారు. సిఎం విచ్చేస్తున్నందున పోలీసులు మంగళవారం సాయంత్రం రిహర్సల్స్ నిర్వహించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభించటానికి సిఎం కెసిఆర్ విచ్చేస్తున్నందున మంత్రి మల్లారెడ్డి,కలెక్టర్ హరీశ్,జిల్లా ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్‌రావు, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు, సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్రలు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించిన తరువాత సిఎం కెసిఆర్ బహిరంగసభలో పాల్గొంటున్నందున జిల్లా పరిధిలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగ ఏర్పాట్లు జరిగిన దృశ్యం



ప్రారంభోత్సవం తరువాత బహిరంగసభ కోసం వేధిక, సభాప్రాంగణం ఏర్పాట్లు జరిగిన దృశ్యం

## మునుగోడు ఉప ఎన్నికల భయంతోనే కొత్త పింఛన్లు

**-బిజెపి నేత తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు, ఆగస్టు16, ప్రభాతవార్త:**
రానున్న మునుగోడు ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం కొత్త ఫించన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని జాతీయ ఓబిసి కమిషన్ సభ్యుడు, బిజేపి జాతీయ నేత తల్లోజు ఆచారి అన్నారు. ఫించన్ల కోసం దరఖాస్తు పెట్టుకుని మూడేళ్ళు దాటినా పట్టించుకోని సిఎం కెసిఆర్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ఉప ఎన్నిక భయం పట్టుకుని ఆగస్టు 15న కొత్త ఫించన్లను మంజూరు చేశారని ఆచారి ఎద్దేవా చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ ఛాంబర్‌లో మంగళ వారం చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, బిజేపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తల్లోజు ఆచారి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ది లేదన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ లబ్ది కోసం సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలకు తెరా లేపుతారని, ముఖ్యమంత్రి జిమ్మికులను విశ్వసించే పరిస్థితులలో తెలంగాణ ప్రజానీకం లేరన్నారు. కొత్త ఫించన్ల కోసం లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే పదోవంతు కూడా మంజూరు చేయలేకపోయారని, మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ఆచారి ప్రశ్నించారు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర పై జరిగిన దాడిని ఆచారి తీవ్రంగా ఖండించారు. బిజేపి లభిస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే టిఆర్ఎస్ గూండాలు, రౌడీలు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ మోసపూరిత ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్దిలో ఎమ్మెల్యేకు చిత్తశుద్ది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఆమనగల్లు సందబావి-తలకొండపల్లి రోడ్డు విస్తరణకు 32కోట్లు, ఆమనగల్లు మున్సిపాలిటీలో మిషన్ భగిరథ పనులకు 37 కోట్లు, సెంట్రల్ లైటింగ్ జాతీయ ఓబిసి కమీషన్ హోదాలో పలుకుబడి ఉపయోగించి నిధులు మంజూరు చేయించినట్లు ఆయన వివరించారు. దీనిపై కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బహిరంగ చర్చకు రావాలని ఆచారి సవాలు విసిరారు. రాజకీయ లబ్ది కోసం ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అసత్యపు ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు గోరటి నర్సింహ్మా, శ్రీకాంత్‌సింగ్, చెన్నకేశవులు, విక్రమ్‌రెడ్డి, దుడ్డు కృష్ణయాదవ్, కృష్ణయ్య, రాంరెడ్డి, రవిరాథోడ్ తదితరులు ఉన్నారు.



ఆమనగల్లులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి నేత ఆచారి

## న్యాయం జరిగే వరకు పోరాడతాం : బాధితులు

**-బాధితకుల మద్దతుగా చైర్మన్**

**నాగారం ఆగస్టు16,ప్రభాతవార్త :**
లక్ష్మీనగర్ ఇంటిస్థలం యాజమానులు మాకు న్యాయం చేయాలని నాయకులను అధికారులను కోరారు.నాగారం మున్సిపల్ పరిధిలోని 4వ.వార్డు లక్ష్మీనగర్ కాలనీ ప్లాట్స్ యజమానులు హౌజింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి హాజరైనారు.గతంలో లక్ష్మీనగర్ సభ్యులకు ఇంటి స్థలాన్ని అమ్మి ఇప్పుడు యజమానుల రక్తసంబంధీకులు నకిలీ పత్రాలను సృష్టించి బాధితలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చైర్మన్ దృష్టికి తీసుకోచ్చారు.చైర్మన్ సానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానన్నారు.లక్ష్మీ నగర్‌లో ఇంటి నిర్మాణం పర్మిషన్ ఇంటి నెంబర్లు ఇప్పించాలని కాలనీ వాసులు చైర్మన్‌ను కోరారు.ఈ విషయంపై కమిషనర్‌తో మాట్లాడి ఇంటి నెంబర్లు పర్మిషన్లు తప్పకుండా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.లక్ష్మీనగర్ కాలనీ పార్కు అభివృద్ధిలో భాగంగా కాలనీ రోడ్డు మంచినీరు,భూగర్భ డ్రైనేజీ,విద్యుత్‌దీపాలు,తదితర సమస్యలను పరిష్కరించాలని చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... లక్ష్మీనగర్ స్థలంలో ఇంటి నిర్మాణ పర్మిషన్ ఇంటి నెంబర్ ఇస్తే మున్సిపాలిటీ ఆదాయం పెరుగుదలకు సహకరిస్తామని బాధితులు కమిషనర్,చైర్మన్‌లకు తెలిపారు.బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగేవరకూ మద్దతుగా ఉంటామని బిజెపి సీనియర్ నాయకుడు మాజీ జడ్పిటిసి మునిగంటి సురేష్,బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్,బుద్ధవరం వేణుగోపాల్,హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధన్,వివేక్ కుమార్,పవన్ కుమార్,రాధాకృష్ణ,మూర్తి,పాపిరెడ్డి,అంజిరెడ్డి,రమేష్ బాబు,మోహల్ సుజిధిన్,గోపాల కృష్ణ,తిరుపతి రెడ్డి,జీవరత్నం,జయలక్ష్మి,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**- రోదిస్తున్న మృతుని కుటుంబ సభ్యులు**

**-ఆన్‌లైన్ లోన్‌యాప్స్ కారణం కావచ్చంటున్న బంధువులు**

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడి మృతదేహాన్ని డిఆర్‌ఎఫ్,ఎన్డిఆర్‌ఎఫ్,ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంగళవారం బయటకు తీసారు.మృతున్ని నాగర్‌కర్నూల్ జిల్లా,తూడూరు మండలం,హెత్మకూరు గ్రామానికి చెందిన సింగిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి(19)గా గుర్తించారు.మృతుడు ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామంలోని తన అమ్మమ్మ బుచ్చమ్మ ఇంటి వద్ద ఉంటూ మంగల్‌పల్లిలోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.కాగా సోమవారం ఉదయం చెరువుతూము పైనుండి ఒ యువకుడు చెరువులో దూకినట్లు ఒ మహిళా 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంలో పోలీసులు వెంటనే చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది.ఎన్డిఆర్‌ఎఫ్ బృందాలతో మంగళవవారం ఉదయం బోట్లు,స్విమ్మర్లతో గాలింపుచర్యలు చేపట్టి ఎట్టకేలకు మృతదేహాన్ని చెరువులోనుంచి వెలికితీసారు.చెరువుతూము వద్ద లభ్యమైన సెల్‌ఫోన్,బస్‌పాస్ ఆధారాలతో ప్రాథమికంగా ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డిగా నిర్ధారణకు వచ్చినప్పటికి మృతదేహం లభ్యమయ్యేవరకు కొంత సదిగ్ధం నేలకొంది.విష్ణువర్ధన్‌రెడ్డి ఆత్మమత్యకు ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమవచ్చని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు.ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదులు తెలిపారు.

## విద్యా వాలంటీర్లను తక్షణమే రెన్యువల్ చేయాలని మంత్రి కార్యాలయం ముట్టడి

**సైఫాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న తమను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది విద్యా వాలంటీర్లు బుధవారం బషీర్‌బాగ్‌లోని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇం ద్రారెడ్డి కార్యాలయాన్ని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ నీల వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో ఆనేక మంది విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీల వెంకటేష్ మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యావాలంటీర్లను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ప్రభుత్వ పాఠశాలలకు తాళాలు వేస్తామని హెచ్చరించారు. మన ఊరు-మన బడి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం 730 కోట్లు కేటాయించిందని ప్రతి పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టి సిఎం కెసిఆర్ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకున్నారని, కాని పాఠశాలలో టీచర్లు లేకుండా, విద్యా వాలంటీర్లు లేకుండా ఎలా కొనసాగుతాయని, పాఠాలు ఎవరు చెపుతారని ప్రశ్నించారు. ఈ ఏడాది ప్రభుత్వం 4 లక్షల మంది విద్యార్థులను అదనంగా తీసుకుందని అయితే పాఠశాలలో టీచర్లు, విద్యా వాలంటీర్లు లేకపోవడంతో పాఠశాలలు వెలవెల బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ తక్షణమే స్పందించి విద్యా వాలంటిర్లు పడుతున్న ఇబ్బందులను గమనించి తక్షణమే 16 వేల మంది వాలంటీర్లను రెన్యువల్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో విద్యావాలంటీర్ల టీచర్ల సంఘం ప్రతినిధులు బానోత్ శివలాల్, కె.వసంత, నందాజీ, యాకయ్య, రాజు, డి.లావణ్య, ఎ.లావణ్య, విశాల, శ్వేత, నవనీత, అమృత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నీల వెంకటేష్

## రావుల పుల్లాచారికి తెలుగు విశ్వవిద్యాలయ రంగస్థల పురస్కార ప్రదానం

**నాంపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల పరిశోధకుడు డా. పి.వి. రమణ పేరిట వారి కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన పురస్కారాన్ని బుధవారం సాయంత్రం విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారక రామా రావు కళామందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటుడు రావుల పుల్లాచారికి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు ఘనంగా సత్కరించి పురస్కారాన్ని ప్రదానం చేశారు. సభా కార్యక్రమానికి విశ్వవిద్యాలయం రంగస్థలశాఖ మొదటి సంవత్సరపు విద్యార్థులు స్వక్షేత్రం నాటకాన్ని ప్రదర్శించి సభికులను ఎంతగానో ఆకట్టుకుని ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం లలితకళాపీఠం డీన్ డా. కోట్ల హనుమంతరావు అధ్యక్షత వహించగా డా. ఆంథోనిరాజ్ సమన్వయపరచగా సుజాత వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



పుల్లాచారిని సత్కరిస్తున్న కిషన్‌రావు, హనుమంతరావు తదితర అతిథులు

## కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**దుండిగల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న వొకేషనల్ కళాశాల భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కోటి రూపాయలతో నిర్మిస్తున్న వొకేషనల్ కళాశాల భూమి పూజ తన తండ్రి కే.ఎం.పాండు జయంతి సందర్భంగా భూమిపూజ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌తిరుపతి, దుండిగల్ వైస్‌ఛైర్మన్ టి.పద్మారావు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీ వైస్‌ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ లక్ష్మారెడ్డి, కిషన్‌రావు, మన్నె రాజు, వారాల వినోద్, శ్రీనివాసరావు, బాలేష్, పద్మారావు, సిద్ధిఖ్, మధుమోహన్, ఫిరోజ్ తదితరులు ఉన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

## పేదలకు వరం కళ్యాణలక్ష్మీ పథకం : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** నిరుపేద యువతులకు కళ్యాణలక్ష్మీ పతకం వరంగా మారిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట్ మండల కార్యాలయం ఆవరణలో 102.మంది లబ్దిదారులకు మొత్తం రూ.కోటి 2.లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పతకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరెంటు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్‌కిట్లు, మిషన్ భగీరథ, ఆసరా పింఛన్లు వంటి అనేక పతకాలు రాష్ట్రంలోని ప్రతీ గడపకు వెళ్తున్నాయన్నారు. నిరుపేద యువతుల పెళ్లి సమయంలో కళ్యాణలక్ష్మీ కింద రూ.లక్షా 116 ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ పతకంతోనే చాలా మంది యువతుల పెళ్లిళ్లు జరుగుతున్నాయన్నారు. భారీ ప్రాజెక్టులు నిర్మించడం వలన లక్షలాది ఎకరాలలో రైతులు వరి ధాన్యం పండిస్తున్నారని వివరించారు. ఐటీ రంగంలో హైదరాబాద్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా తాగునీటిని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. పనిచేసే వారికి అధికారం ఇస్తే మరిన్ని అద్భుతమైన పనులు జరుగుతాయని, ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, తహసీల్దార్ చంద్రశేఖర్, నార్సింగి చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, బండ్లగూడ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, నాయకులు పాండు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

## కరాటేతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం : మురళీ కృష్ణంరాజు

**నార్సింగి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** కరాటే విద్య నిత్య సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని షాడోస్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పి.మురళీ కృష్ణంరాజు పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో కరాటే విద్యలో ప్రతిభ కనబర్చిన 25.మంది విద్యార్థులకు మాస్టర్ బెల్టులు ప్రధానం చేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు సూచనల మేరకు కరాటే విద్యను నేర్చుకుంటే శత్రువును అవలీలగా మట్టి కరిపించే మెళుకువలన్నీ ఒంటబడుతాయన్నారు. నిత్య సాధన, శ్రమ, ఇష్టం తోడైతే కరాటే విద్యలో రాణించవచ్చన్నారు. కరాటే సాధనతో ఎదిగే వయసున్న పిల్లల్లో శారీరక, మానసిక వికాసం పెరుగుతుందన్నారు. కరాటే సాధనతో శరీరంలోని కణాలన్నీ కదులడం వలన చురుకుదనం రెట్టింపు అవుతుందని, ఫలితంగా విద్యలో కూడా రాణిస్తారని తెలిపారు. చిన్నప్పటి నుంచి కరాటే విద్యను అలవాటుగా మార్చుకుంటే నిత్య యవ్వనవంతులుగా ఉండవచ్చని, ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. ఆపద సమయంలో మన కాళ్లు, చేతులనే ఆయుధాలుగా మార్చుకొని శత్రువులను మట్టి కరిపించవచ్చని, నేటి పరిస్థితుల్లో ఈ విద్య బాలికలు, మహిళలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్నారుల అభిరుచి, ఆసక్తిని బట్టి విద్యను నేర్పించడం జరుగుతుందని మాస్టర్ మురళీకృష్ణంరాజు తెలిపారు.



బెల్టులను ప్రధానం చేస్తున్న పి మురళీకృష్ణంరాజు

## అక్టోబర్ 8నుంచి 22వరకు ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** పాఠశాలల పిల్లలపూఇ ప్రత్యేక దృష్టితో అథ్లెట్స్‌కు ఒలింపిక్ స్థాయి అనుభూతిన అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న స్పోర్ట్స్ ఫర్‌ఆల్ (ఎస్ఎఫ్ఏ) ఇప్పటివరకు తొమ్మిది ఎడిషన్‌లను విజయవంతంగా నిర్వహించగా తదుపరి అక్టోబర్ 8నుంచి 22వరకు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈసందర్భంగా బుధవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వాహకులు సమేరా ఖాన్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన పాఠశాలలు, పిల్లలు ఖేలో ఇండియా గేమ్స్‌లో అథ్లెట్లకు సమకూర్చిన తరాహాలోనే వ్యక్తిగతీకృత డిజిటల్ ప్రొఫైల్, మ్యాచ్ ఇన్‌సైట్స్ గణాంకాలు పొందనున్నారని పేర్కొన్నారు. ఈసారి జరిగే ఈపోటీలకు 2700లకు పైగా పాఠశాలల నుంచి 1.30లక్షల మంది విద్యార్థులు పాల్గొంటారని అలాగే హైదరాబాద్‌కు చెందిన ప్రిన్సిపల్, కోచ్‌లను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు.

## లక్ష మెంబర్‌షిప్ చేయడమే లక్ష్యం

### సభ్యత్వ నమోదు ప్రారంభించిన మున్నూరుకాపు మహాసభ

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 40లక్షలకు పైగా ఉన్న మున్నూరుకాపుల్లో పాత మెంబర్ షిప్ కాకుండా కనీసం లక్ష మెంబర్‌షిప్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ నిర్ణయించింది. బిసిలను ఏకం చేసి రాజ్యాధికారం దిశగా ప్రయత్నించి మున్నూరుకాపులను ముఖ్యమంత్రి చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకాపుల సభ్యత్వ కార్యక్రమాన్ని కాచిగూడలోని తెలంగాణ మున్నూరుకాపు మహాసభలో ప్రారంభించింది. ఈకార్యక్రమానికి మహాసభ సభఅధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర్‌రావు ,ప్రధాన కార్యదర్శి మం గళారపు లక్ష్మణ్, తోటా రఘునాథరావు ట్రస్ట్ సభ్యులు జల్లి సిద్దయ్య, సుం కరి బాలకృష్ణరావు, గంప చంద్రమోహన్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ త్వరలోనే అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించి పెద్దఎత్తున సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. విద్యావైద్యం వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని గ్రామీణ ప్రాంతాల్లో సంఘాలు లేనిచోట సంఘాలను ఏర్పాటు చేస్తామన్నారు. 1939లో ఏర్పాటు చేసిన మున్నూరుకాపు మహాసభ కాచిగూడనే అన్నికంటే అత్యున్నతమైన మాతృసంస్థ అని కొనియాడారు. ఇప్పటి వరకు ఎన్నో సంఘాలు వచ్చి కనుమరుగయ్యాయని కాచిగూడ మాత్రం 90 సంవత్సరాలుగా రాష్ట్ర మున్నూరుకాపుల హితోదిక అభివృద్ధికి కృషి చేస్తు ట్రస్ట్ బోర్డు మహాసభ కలిసి ముందుకు వెళ్తుందన్నారు. ఉపాధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.



## 90శాతానికి పూర్తి ఖైరతాబాద్ గణపతి

**ఖైరతాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని నగరం ఖైరతాబాద్ మహాగణపతి ప్రతిమ 90శాతానికి పూర్తయింది. ఈ యేడాదితో 68 సంవత్సరాలు గడుస్తున్న సందర్బంగా ఉత్సవాలను మరింత ఘనంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటి నిర్వాహక బృందం, పలువురు ఉత్సవ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ యేడాది 'శ్రీపంచముఖ మహాలక్ష్మి గణపతి'గా చవికి దర్శనమివ్వనున్నాడు. మిగతా శాతాన్ని సైతం పూర్తిచేసేందుకు అటు నిర్వాహక బృందం, ఇటు ప్రతిమను సిద్ధం చేసేవారు అందరూ సన్నద్ధమవుతున్నారు. గణపతిని దర్శించేందుకు వచ్చే భక్తజనానికి ఎలాంటి ఆటంకం కలుగుకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని వారంటునానరు గణపతిని దర్శించేందుకు కేంద్ర, రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, పలు సంస్థల అధికారులు, విఐపిలు, వంటి వారు ఆనవాయితీగా మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని కొందరు సూచిస్తున్నారు.

## గ్రామపంచాయితీ కారోబార్లకు సంబంధించిన జీవో 51ని సవరించాలి

**చిక్కడపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామపంచాయితీ కారోబార్ల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా అక్కనపల్లి లక్ష్మయ్య, అధ్యక్షుడిగా గాదరబోయిన సంతోష్, ఉపాధ్యక్షుడుగా చిలుక మారుతి, బోడిగ అనూరాధ, ప్రధాన కార్యదర్శిగా బింగి గణేష్ తదితరులు ఎన్నికైనవారిలో ఉన్నారు. నూతన అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ కారోగార్లకు ప్రత్యేక స్టేటస్, అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శి హోదా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కనీస వేతనంగా రూ.21వేలు నిర్ణయించాలని, కారోబార్లకు సంబంధించి జీవో 51ను వెంటనే సవరణలు చేయాలని కోరారు.



## నేడు బిఎంఆర్ గ్రౌండ్‌లో ఫ్రీడంకప్ క్రికెట్ మ్యాచ్

**నార్సింగి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డులో ఉన్న బిఎంఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ రోజు ఉదయం 11.గంటలకు భారత స్వతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని "ఫ్రీడంకప్" టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు హాజరయ్యి విజయవంతం చేయాలని కమీషనర్ పేర్కొన్నారు.

## సినీనటుడు నాజర్‌కు తీవ్ర గాయాలు

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఓసినిమా చిత్రీకరణలో సీనియర్ నటుడు నాజర్ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన నటిస్తున్న ఓసిని మా షూటింగ్ హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రస్తుతం జరుగుతుంది. అయితే ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి జారిపడటంతో ఆయన ఎడమ కంటి కింద తీవ్రగాయమైనట్లు తెలి సింది. అధికరక్తస్రావం కావడంతో నాజర్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స జరుగుతుంది.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపకరిస్తుంది

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**హైదరాబాద్, అగస్టు 17, ప్రభాతవార్త :** ఆత్మరక్షణతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందని అంబర్‌పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేశ్ అన్నారు. జీవిఆర్ కరాటే విద్యార్థులు సౌత్ ఏషియా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు పథకాలు, సర్టిఫికేటుల అందించి వారిని అభినందించారు. అకాడమికి 10 బంగారు పథకాలు, ఆరు రజత పథకాలు, తొమ్మిది కాంస్య పథకాలు సాధించారు. కార్యక్రమంలో దేవిరెడ్డి విజితరెడ్డి, ఎర్ర భీష్మదేవ్, కె.సదానంద్ ధాత్రి, రామచంద్రరాజు, నాగేంద్ర, బాబ్జీ, అకాడమి అధినేత డాక్టర్ జీఎస్. గోపాల్‌రెడ్డి, మాస్టర్ కరీం పాల్గొన్నారు.



పథకాలు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## దివ్యాంగులు సకలాంగులతో పోటీ పడాలి

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** దివ్యాంగులు సకలాంగులతో పోటీపడి అన్ని రంగాలలో రాణించాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి. మహాలక్ష్మీరామన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇప్పటికే అన్ని రంగాలలో రాణిస్తున్నారని, భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆమె సూచించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దివ్యాంగులకు అందించిన యంత్రాలను బుధవారం కార్పోరేటర్ కార్యాలయం ఎదుట పంపిణి చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. దివ్యాంగుల పట్ల ఎవరూ చిన్న చూపు చూడరాదని, మనలో ఒకరిగా కలుపుకుని పోవాలని కోరారు. దివ్యాంగులకు ఆమె బ్యాటరీ సైకిల్, వీల్ ఛైర్స్, చేతి కర్రలు తదితర సామాగ్రిని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు జి.రామన్‌గౌడ్, పి.ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌ముదిరాజ్, నర్సింగ్‌గౌడ్, మహేష్, జాకి, మల్లేష్, జైస్వాల్, లాల్, గోపి తదితరులు పాల్గొన్నారు.



పనిముట్లు పంపిణీ చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

## ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**కంటోన్మెంట్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలకు అంటు వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కంటోన్మెంట్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎస్.జి.ఎఫ్ సంస్థ అధినేత ఎన్.శ్రీ గణేష్ బోర్డు హెల్త్ సూపరిండెంట్ అప్జల్ మొహిద్దీన్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన హెల్త్ సూపరిండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సిఖ్ విలేజ్, ఆటో స్టాండ్ పరిసర ప్రాంతాల్లో చెత్త కుండీలు ఉండడం వల్ల భరించ లేని దుర్వాశన వ్యాపించడంతో పాటు ఈగలు, దోమలు వృద్ధి చెంది స్థానికులు రోగాల బారిన పడుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. కంటోన్మెంట్ ప్రజలకు అంటు వ్యాధులు ప్రభల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ సూపరిండెంట్‌లు దేవేందర్, అప్జల్‌ల దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు.



సూపరిండెంట్‌తో సమావేశమైన శ్రీగణేష్

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగాలి

### - కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

**చిక్కడపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** వాటర్‌బోర్డు గాంధీనగర్ సెక్షన్ డీజీఎంగా కార్తీక్‌రెడ్డి, మేనేజర్‌గా నియమి తులైన కృష్ణమోహన్‌లు మర్యాదపూర్వకంగా స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమా ర్‌ను కలిసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పావనీ వినయ్ కుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్‌లు అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా డివిజన్‌లో చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు పెండింగ్‌లో ఉన్న పైప్‌లైన్ పనులు, నూతనంగా చేయాల్సిన ప్రతిపాదనలు, గతంలో చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులతో కార్పొరేటర్ చర్చించారు. పార్టీలకు అతీతంగా డివిజన్‌లో వాటర్‌బోర్డు పక్షాన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని కార్పొరేటర్ సూచించారు. ఇందుకు తనవంతు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వాటర్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ శంకర్, బిజెపి నేతలు పాల్గొన్నారు.



అధికారులను సత్కరిస్తున్న పావనీ వినయ్‌కుమార్

## నేడు 'సంక్షోభంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు' పై సదస్సు

**సైఫాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జాక్) ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఐసిఎస్ఎస్ఆర్‌సి హాల్‌లో 'సంక్షోభంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామని కమిటి కో-కన్వీనర్ ఎం.వేణు తెలిపారు. ఈ సదస్సుకు జాక్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అధ్యక్షత వహిస్తారని, వక్తలుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్, ప్రొఫెసర్ టి.తిరుమలరావు, ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, మాజీ ఎంఎల్‌సి ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ప్రొఫెసర్ కాశీం తదితరులు పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## షెనాయ్ ప్లే గ్రౌండ్ యధావిధిగా ఉండాలి

### - క్రీడాకారుల డిమాండ్

**అడ్డగుట్ట, ఆగస్టు 17, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని మారేడ్‌పల్లి మున్సిపల్ ప్లేగ్రౌండ్‌ను బస్ బే నిర్మాణం చేయాలని తీసుకున్న ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని క్రీడాకారులు బుధవారం జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ క్యార్రమంలో గ్రేస్ బాల్ ఇండియా మాజీ క్యాప్టెన్ ఎల్.రాజేందర్, మారేడ్‌పల్లి స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు టి.మహేందర్, హరినారాయణ రావ్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

**పేట్‌బషీరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి బుధవారం సీఎం కేసీఆర్ ప్రారభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్‌యాదవ్ సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా ఆశీస్సులు తీసుకున్నారు.

## రాగరాగిణి ఆధ్వర్యంలో 'గీత కదంబం'

**చిక్కడపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'గీత కదంబం' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి వివరించారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో కల్చరల్ టీవీ వదద ఈ కార్యక్రమం జరుగుతుందని, ముఖ్యఅతిథిగా ప్రసిద్ధ కవి, నటులు, గాయకులు డాక్టర్ అక్కిరాజు సుందరామకృష్ణ హాజరవుతారని, ఈ సందర్భంగా గాయనీ గాయకులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి, గంటి విశాలాక్షి, కర్రా శ్రీనివాస్, కెఎన్‌వి. సుబ్రహ్మణ్యం తదితరులు గానం చేస్తారని వివరించారు.

## ప్రాణాపాయ స్థితిలో రక్తదానంతో కాపాడవచ్చు

**సికింద్రాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రక్తదానం వల్ల ప్రాణాపాయ పరిస్థితిలో రోగులను ఆదుకోవచ్చని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్‌మండిలోని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సక్కుబాయి, డాక్టర్ విజయశాంతి, డాక్టర్ రవీందర్ గౌడ్‌లతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల పక్షాన గరికపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుదవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ప్రారంభించారు. తీగుళ్ల రామేశ్వ ర్‌గౌడ్ యువసేన సభ్యులు, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ దంపతులు రక్తదానం చేశారు. ఈ కార్యాక్రమంలో తీగుళ్ల రామేశ్వర్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలత, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామలహేమ, శైలజ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న లింగాని ప్రసన్న శ్రీనివాస్

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో ప్రజా ఏక్తా పార్టీ

**బేగంబజార్, ఆగస్టు 17 ప్రభాతవార్త :** మునుగోడులో ప్రజాఏక్తా పార్టీ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బుధవారం మునుగోడు మండలంలోని గుర్రపూడ్, మును గోడు గ్రామాలల్లో ప్రజా ఏక్తా పార్టీఅధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త, బి.వి. రమేష్‌నాయుడు, వినియత, ఖుష్బుగుప్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



## అధికార పార్టీ మాజీ ఎంపి డబ్బులు చెల్లించకపోతే ఆత్మహత్యే

**సైఫాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ పనులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకపోతే అధికార పార్టీకి చెందిన మాజీ ఎంపి ఇంటి ఎదుట కుటుంబ సభ్యులతోస హా ఆత్మహత్యలకు పాల్పడతామని బాధిత కాంట్రక్టు కుటుంబం ఆందోళన వ్యక్తం చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని ఉదండపూ ర్ రిజర్వాయర్ సబ్ కాంట్రాక్టు లో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మోసం చేశారని బాధిత కుటుం బం బాలగాని నారాయణ, లక్ష్మి, నరసింహారెడ్డి, సుబ్బమ్మ, నాగలక్ష్మి ఆ రోపించారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదండపూర్ రిజర్వాయర్ సబ్ కాంట్రా క్టు పనులు చేసేందుకు శ్రీనివాస్‌రెడ్డి, అతని సోదరులతో కలిసి రాఘవ కన్‌స్ట్రక్షన్‌లో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. 50 కోట్ల రూపా యల పనులకు 85 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని, 30 కోట్ల రూపాయలు చెల్లించవలసి ఉండగా ఎడున్నర కోట్ల రూపాయలు నగదు చెల్లించారని, మరో 11 కోట్ల రూపాయలకు డిజీల్‌కు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఇంకా 10 కోట్ల రూపాయలు చెల్లించవలసి ఉందని, ఆ డబ్బులు చెల్లించకుండా వేధింపులకు గురిచేస్తున్నారని, బంజారాహిల్స్‌లోని కార్యాల యంకు వెళితే సెక్యూరిటి సిబ్బందితో దాడి చేయిస్తున్నారని ఆరోపించారు. బంధువులు, స్నేహితుల వద్ద డబ్బులు అప్పులు తెచ్చి, బంగారం అభరణా లు తాకట్టు పెట్టి సబ్ కాంట్రాక్టు పనులు చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఆత్మహత్యలే శరణ్యమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

## రక్తదానం చేయడం బాధ్యతగా స్వీకరించాలి

### - మంత్రి శ్రీనివాస్‌యాదవ్

**సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** యువత రక్తదానం చేయడంలో ముందుకు రావాలని, రక్తదానం చేయడం ఒక బాధ్యతగా స్వీకరించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యా దవ్ పేర్కొన్నారు. బుధవారం భారత స్వాతంత్ర వజ్రోత్సవాల లో భాగంగా సనత్‌నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ శిబిరంలో 75మంది రక్తదానం చేశారని తెలిపారు. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కోలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, సంకేత్ సంస్థ నిర్వాహకులు మురళి, కాశీ, రాహుల్‌చౌదరి, లోకేష్, నాయకులు నరేందర్, సురేష్‌గౌడ్, డాక్టర్ సౌమ్య, సరాఫ్ సంతోష్, సిరాజ్, ఫాజిల్, బాల్‌రెడ్డి, మణికుమార్, రాజేష్, గోదాస్ కిరణ్, నర్సింహా, కట్ట బలరాం తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

**ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రక్తదాన శిబిరం :** రక్తదాన శిబిరాన్ని ఇన్స్‌పెక్టర్ సైదులు ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 12 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ సైదులు మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ రక్తాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ రాంప్రసాద్, సబ్ ఇన్స్‌పెక్టర్లు బాలరాజు, బి.ఆంజనేయులు, శ్రీకాంత్‌గౌడ్, శ్రావణ్, సందీప్, ప్రదీప్, రామాంజనేయులు, స్వప్నరెడ్డి, కిరణ్, హ్యూమన్‌రైట్స్ కమిషన్ సభ్యులు నయీమ్, తాసు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం ప్రాణాలు కాపాడుదాం

### - ఎమ్మెల్యే ముఠా గోపాల్

**ధర్నాచౌక్, ఆగస్ట్ 17, ప్రభాతవార్త :** రక్తదానం చేయటం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడుదామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం స్వతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా ముషీరాబాద్ లోని మహమ్మదీయ ఫంక్షన్‌హాల్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన చిక్కడపల్లి ఏసీపీ యాదగిరితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేయటం అభినందనీయమని, ఇటువంటి శిబిరాలు పేదల పాలిట వరం అని అన్నారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకురావాలని సూచించారు. చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి మాట్లాడుతూ దానాలన్నింటిలోకి రక్తదానం గొప్పదని, రక్తదానం చేయటం ద్వారా ఎంతో మంది తలసేమియా వ్యాధి గ్రస్తులను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్, టీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జైసింహ, టీఆర్ఎస్ నాయకులు బింగినవీన్, ముచ్చకుర్తి ప్రభాకర్, వివిధ డివిజన్‌ల అధ్యక్షులు వై.శ్రీనివాస్, ఆర్.మోజెస్, వల్లాల శ్యాం యాదవ్, రాకేష్ కుమార్, నర్సింగ్ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, ఆకుల అరుణ్, సురేందర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ముఠా గోపాల్


నందిగామ మండల కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న విద్యార్థులు,ప్రజాప్రతినిధులు


తలకొండపల్లిలో నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న ఎంపిపి, జడ్పీటీసి, ఎంపిడివో, సిఐ, ఎంపీవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు


కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమం, ర్యాలీ


షాద్‌నగర్‌లో సామూహిక జాతీయ గీతాలాపన...


చేవెళ్ల పోలీస్ స్టేషన్ ముందు నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య,ఎసిపి రవీందర్‌రెడ్డి,సిఐ వెంకటేశ్వర్లు


కొందుర్గులో సామూహిక జాతీయ గీతాలాపన


ఆమనగల్లులో సామూహికంగా జాతీయ గీతాలాపన చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు

# సామూహిక గీతాలాపన సంబరానికి జేజేలు

**నందిగామ మండలంలో**

**నందిగామ ఆగస్టు16,ప్రభాతవార్త :** స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రమైన నందిగామలో మహాత్మగాంధీ చౌక్ వద్ద సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమం అంభరాన్నంటింది.రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చెపట్టిన వజ్రోత్సవ వేడుకల్లో మంగళవారం ఉదయం 11:30 నిమిషాలకు ఏర్పాటు చేసిన మైక్ ల మధ్య ఎక కాలంలో జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ వెడుకలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సిర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యలు ఏర్పాట్లు చేసి విజయవంతం చేశారు.విద్యార్థులు,పోలీస్ సిబ్బంది,ఆయా శాఖల అధికారులు,యువజన సంఘాల వారు కార్మికులు,కర్షకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మగాంధీ మొదలుకొని అల్లూరి సీతారామ రాజు వంటి స్వాతంత్ర సమర యోధులకు జెజెలు పలికారు.నందిగామ మండలంలోని అన్ని గ్రామాల్లో,ప్రధాన రహదారుల్లో,ముఖ్యకూడళ్ళ,జంక్షన్ల వద్ద ఎకకాలంలో జాతీయ గీతాలాపనతో మారుమ్రోగాయి. సామూహిక గీతాలపనలో ఎంపిపి ఎం.ప్రియాంక,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,ఎంపిడిఓ బాల్‌రెడ్డి,ఎంపిఓ గిరిరాజ్,చేగూరు సొసైటీ చైర్మన్ జి.అశోక్,హెడ్ మాస్టర్స్ ఎవిధీనిష్,రత్నయ్య,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి, దేపల్లే కుమార్ గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు,సామూహిక గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో జడ్పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత దేశ స్వాతంత్ర్య కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారని వారి ఫలితంగానే వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్నమన్నారు. గట్టుఇప్పలపల్లి గ్రామంలో సామూహిక జాతీయగీతలాపన కార్యక్రమాన్ని సర్పంచ్ జయమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలపించారు.అదే విధంగా వెల్జాల్ గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన జాతీయ గీతలాపన కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజిజ్,మండల సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్ కార్యదర్శి శరత్ ,మాజీ ఎంపిటిసి జి.శ్రీనివాస్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొని గీతాలాపన చేశారు. నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలిత జ్యోతయ్య జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహమాన్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సమన్వయ సమితి అధ్యక్షుడు నరసింహ,ఎంపిడివో రాఘవులు,ఎంఈఓ సర్దార్ నాయక్,నుకం శేఖర్,సజ్జ భాష కిషన్ నాయక్,కృష్ణయ్య, మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిపి లక్ష్మిరెడ్డి,రాములు రైతు సమన్వయ సమితి గ్రామ కమిటీ అధ్యక్షుడు రేణు రెడ్డి,ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, ఆగస్టు 16 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం యాచారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, తహసీల్దార్ సుచరిత, ఎంపిడివో విజయలక్ష్మి, సిఐ లింగయ్య, ఎంపీవో ఉమారాణి, సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, ఉదయశ్రీ, గంగా లచ్చిరాం నాయక్, హబీబుద్దీన్, జగదీష్‌నాయక్, దూస రమేష్‌లు సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, పోలీస్ అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో**

**కందుకూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కందుకూరు మండలంలో జాతీయ గీతాలాపన కార్యక్రమం పెద్దఎత్తున జరిగింది. కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజా ప్రతినిదులు అధికారులు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం చౌరస్తాలో సామూహికంగా జాతీయ గీతాన్ని అలపించి వందన సమర్పన చేశారు. ఈ సందర్భంగా మహనీయులకు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మండల తహసీల్దార్ జ్యోతి, సిఐ క్రిష్ణంచారు, తోపాటు వివిద గ్రామాల ప్రజా ప్రతినిదుల, నాయకులు అధికారులు, విద్యార్థులు, యువకులు, పపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**షాద్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** వందల సంవత్సరాలు కష్టపడి సాధించుకున్న స్వాతంత్ర్యం సాధనలో ఎందరో మహావీరులు తామ ప్రాణాలను ఫణంగా పెట్టి తీసుకువచ్చిన స్వాతంత్ర్యాన్ని, వారు కన్న కలలను నేటి యువత ప్రతి ఒక్కరు నేరవేర్చాలని, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ యువతకు సందేశమిచ్చారు. 75వ స్వాతంత్ర్య వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వైభవంగా రోజుకు ఒక తీరుతో నిర్వహిస్తుండటంతో అందుభాగంగా మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని ముఖ్యకూడలీలో పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, మండల పరిషత్, విద్యాశాఖల ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరయ్యారు. సామూహిక గీతాలాపన కార్యక్రమానికి ఏసీపీ కుశాల్కర్, ఆర్డీఓ రాజేశ్వరి, పట్టణ సీఐ నవీన్‌కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీశైలం, ఐసీడీఎస్ అధికారిని నాగమణి, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కమిషనర్ జయంత్‌కుమార్, మండల తహసీల్దార్ గోపాల్, విద్యాశాఖ అధికారి శంకర్‌రాథోడ్, ఎంపీడీఓ వినయ్‌కుమారర్, కౌన్సిలర్లు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సమయానికి సరిగ్గా 11.30 నిమిషాలకు జాతీయ గీతాలాపనను ప్రారంభించారు. దీంతో ప్రజలందరూ ఎక్కడికక్కడే నిలిచి జాతీయ గీతాన్ని ఆలపించారు.అదేవిధంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్యప్రదర్శన కార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ అందిస్తున్న సేవలను వివరిస్తూ చేసిన నృత్యం ప్రతిఒక్కరి మనస్సుకు తాకేలా ఉన్నాయని నృత్య చిన్నారులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. వజ్రోత్సవాలల్లో ఏర్పాటు చేసిన స్టేజీపై దేశభక్తి గేయాలకు నాయకులు సహితం నృత్యాలు చేయడం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు అందెబాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, కౌన్సిలర్లు సర్వర్‌పాష, వెంకట్‌రాంరెడ్డి, మహేశ్వరి, ప్రేమలత, కృష్ణవేణి, ప్రతాప్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి యాదవ్, నందకిషోర్, మహమ్మద్ ఏజాజ్, జి.టి.శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఫరూఖ్‌నగర్ మండలంలో**

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో గ్రామ సర్పంచి నర్సింములు ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రామంలోని ముఖ్యకూడలీలో విద్యార్థులందరూ మనవహారంగా ఏర్పాడి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వారు ఎక్కడికక్కడ నిలబడి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కిరణ్‌కుమార్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, తెరాస నాయకుడు రాఘవేంద్రరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ల మండలంలో**

**చేవెళ్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ ముందు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంను చేవెళ్ల పోలీసులు నిర్వహించారు. చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఎసిపి రవీందర్‌రెడ్డి,ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్పిటిసి మర్పల్లి మాలతీతో పాటు ప్రజాప్రతినిధులు,ప్రముఖులు నియోజకవర్గం కేంద్రంలో పాల్గొన్నారు.చేవెళ్లలోని పలు విద్యసంస్థలు, విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు ఉదయం 11.30 గంటలకు జనగణమన గీతాన్ని అలపించారు.జాతీయ గీతాలాపన కార్యక్రమంలోను చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పకడ్బందీగా కొనసాగింది. చేవెళ్ల పోలీస్ స్టేషన్ ముందు స్టేజీ మైకులను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఏలాంటి అంతరాయం కలుగకుండా పలుసూచనలు చేస్తూ జాతీయ గీతాలాపను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాదవరావు,ఎసిపి రవీందర్‌రెడ్డి,సిఐలు వెంకటేశ్వర్లు, గురువయ్య, ఎస్‌లు ఖయ్యూం, ప్రదీప్‌కుమార్, చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి,జడ్పిటిసి మర్పల్లి మాలతీ,వైస్ ఎంపిపి శివప్రసాద్, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ, ఎంపిటిసి రాములు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు రమణారెడ్డి,మర్పల్లి క్రిష్ణారెడ్డి, దేవర క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** 75 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వజ్రోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక బస్టాండ్ ఆరవణలో చేపట్టిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. మంగళవారం ఉదయం 10 గంటలకే ఎంపీడీఓ ఆంజనేయులు, తహసీల్దార్ తాఫిక్ అహ్మద్, వైఎస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సర్పంచి ఆదిలక్ష్మీయాదయ్యలు బస్టాండ్ ఆవరణకు చేరుకొని ఏర్పాట్లను పర్యావేక్షించారు. ఆనంతరం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు కులమతాలకు అతీతంగా పెద్దఎత్తున కొందుర్గుతో పాటుట వివిధ గ్రామాల ప్రజలు, అన్ని పాఠశాలల విద్యార్థులు అక్కడికి చేరుకోగా సరిగ్గా 11.30 నిమిషాలకు ఎంపీడీఓ ఆంజనేయులు సూచన మేరకు సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అంతరాయం కాకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ రూరల్ సీఐ సత్యనారాయణతో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** దేశ అమరవీరుల ఆత్మ శాంతించాలని షాబాద్ జడ్పీటీసీ సభ్యులు పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా సామూహిక జాతీయ గీతం పాడారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆశోక్,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


షాబాద్‌లో సామూహిక జాతీయ గీతం పాడుతున్న దృశ్యం


గీతాలాపన చేస్తున్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు


జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ ,తదితరులు పాల్గొన్న దృశ్యం

**శంషాబాద్ మండలంలో**

**శంషాబాద్ ఆగస్టు16,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలో జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని వాడవాడలో జరుపుకున్నారు.కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో దేశంపై అబిమానంతో జరుపుకున్నారు.శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆర్జిఐఎ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్,శ్రీకాంత్ యాదవ్,స్థానిక నాయకులు కోనమొల్ల శ్రీనివాస్ ,తాజ్ బాబా ,ఉట్‌పల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ సుష్మమహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,కమిషనర్ సాబేర్ అలీ ,పలువురు కౌన్సిర్లు అధికారులు విద్యార్థులతో కలిసి జాతీయ గీతం సామూహికంగా ఆలపించారు.మధురనగర్‌లో కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తోట రాములు,జల్లపల్లి శ్రీనివాస్ పవన్ గౌడ్,ఈదుల నరసింహ గౌడ్,జయేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఆర్‌బి నగర్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ దేవరంపల్లి పుష్పలత బుచ్చిరెడ్డి, కోనమొల్ల భారతమ్మ,నర్సింలు,కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాండురంగారెడ్డి,కో ఆప్షన్ మెంబర్ సంతోష ప్రభాకర్ ఆధ్వర్యంలో జాతయ గీతాలాపన చేశారు.

**కొత్తూర్‌లో**

**కొత్తూర్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** వజ్రోత్సవ వేడుకలను చూసి అమరవీరుల ఆత్మ శాంతించాలని కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. మంగళవారం కొత్తూర్ పురపాలిక ముఖ్యకూడలిలో పోలీస్ శాఖ కొత్తూర్ సీఐ బాల్‌రాజ్ ఏర్పాటు చేసిన సామూహిక గీతాలాపన కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌తో కలిసి సామూహిక గీతాలాపన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చౌరస్తాలో సరిగ్గా 11గంటల30 నిమిషాలకు సామూహిక జాతీయ గీతాలాపనను ప్రారంభించారు. నిత్య రద్దీగా ఉండే ఎన్‌హెచ్ 7రోడ్డు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ఎంతో భక్తిగా గీతాన్ని ఆలపించడం విశేషం.ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్ చంద్రబాబు, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాదారం నర్సింహ్మా గౌడ్, సోమ్లానాయక్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, హైస్కూల్ హెడ్ మాస్టర్ భాగ్యమ్మ, వ్యవసాయశాఖ ఏఈ గోపాల్‌నాయక్, సిటీ కేబుల్ వెంకటేష్, గోపాల్‌గౌడ్, శ్రావణ్, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం


చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన వి.వెంకటేష్‌కి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన సిఎం సహాయనిధి చెక్కు రూ.19వేలను లబ్ధిదారుడికి టిఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబుర్ రహమాన్, చల్లంపల్లి సర్పంచ్ కృష్ణయ్య,శ్రీరాములు,చెన్నకేశవులు,పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకటేష్ యాదవ్‌కు సన్మానం

**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలానికి నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ యాదవ్‌ను మంగళవారం టిఎస్‌ఎస్ఓ కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు పబ్బా సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఎస్ఐను కలిసి వారిలో టిఎస్‌ఎస్ఓ టీం సభ్యులు పబ్బా రమేష్,దరువుల రాజు,తాడెం అజయ్,వినోద్.బి.గోపాలు ఉన్నారు.

## శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షునికి ఘన సన్మానం


శివాజీ యూత్ అధ్యక్షున్ని సన్మానం చేసిన జడ్పివైస్ చైర్మన్ తదితరులు

**నందిగామ ఆగస్టు16,ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో ఉన్న శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షునిగా నియమితులైన ఎర్ర రవి కుమార్ గౌడ్,ఉపాధ్యక్షులుగా వెంకటేష్ గౌడ్‌లను మంగళవారం జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకటేష్ రెడ్డిలు శాలువాలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా జడ్పివైస్ చైర్మన్ మాట్లాడుతూ....భారత హైందవజాతి సంస్కృతికి జీవం పోసిన దేశభక్తుడు ఛత్రపతి శివాజీ అని స్పష్టం చేశారు.ఆధ్యాత్మిక పండుగలలో గణేష్,దుర్గామాత వంటివే కాకుండా జాతీయ పండుగల నిర్వహణలో మంచి పేరుండి సామాజిక సేవలందిస్తున్న శివాజీ యూత్ సేవలను అభినందించారు.భారతదేశ సంస్కృతి,ఔన్నత్యాన్ని,దేశభక్తిని ఎలుగెత్తి చాటి భారతకీర్తిని ఇనుమడింపజేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవల్లో పాల్గొని నందిగామకు వన్నెతేవాలని యూత్ సభ్యులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య,ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,శివాజీ యూత్ సభ్యులు,ప్రవీణ్‌కుమార్ రెడ్డి,శ్రీహరి,సి.శివకుంచం సంతోష్ కుమార్, చంద్రశేఖర్, కృష్ణ,బంటు, యాదయ్య,వెంకటేష్ యాదవ్,తదితరులు ఉన్నారు.

## పేదలకు ఇళ్ల నిర్మాణానికి జడ్పిటిసి హామీ



**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీలోని ఇస్రాయిపల్లి గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్‌తో కలిసి ఆకస్మికంగా గ్రామంలో పర్యటించారు.ఇస్రాయిపల్లి గ్రామంలో ప్రతి వాడ-వాడ తిరిగి పూరి గుడిసెలో నివసిస్తున్న పేద కుటుంబాలను పరామర్శించి 27 కుటుంబాలకు ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ద్వారా ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు.నిరుపేద కుటుంబాలను అదుకోవడంలో స్వార్థ రాజకీయాలు విఫలం అయ్యావని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.భారత వజ్రోత్సవాలు జరుగుతున్న సందర్భాలలో ఇక్కడ గ్రామ ప్రజలు అంధకారంలోనే,కారుచీకట్లోనే,బతుకుతున్నరని వారికి నివాసాలు కూడా లేవని ఆవేద వ్యక్తం చేశారు.వజ్రోత్సవాలకు పెట్టే కోట్ల రూపాయల ఖర్చును నిలువ నీడ లేని నిరుపేదలకు పెట్టాలని డిమాండ్ చేశారు.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చిస్తుందని రాజకీయ నాయకులపై ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,వెల్జాల్ ఎంపిటిసి అంబాజీ,ఉప సర్పంచ్ అజీజ్,కో ప్షాన్ సభ్యులు ఇమ్రాన్,రాజు, ప్రదీప్, రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

**త్వరలోనే బిల్డింగ్ శాంక్షన్ చేయిస్తా : ఎంపిటిసి**

**తలకొండపల్లి ఆగస్టు16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ పంచాయతీలోని పురాంతమైన స్కూల్ బిల్డింగ్ చుక్కాపూర్ ఎంపిటిసి నాలాపురం వందన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అతి త్వరలోనే అధికారులతో మాట్లాడి బిల్డింగ్ శాంక్షన్ చేపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న,ఉప సర్పంచ్ వరలక్ష్మీ, వార్డు నెంబర్లు మల్యానాయక్,రమేష్ నాయక్,చందు నాయక్, భాస్కర్ రెడ్డి,హెచ్‌ఎం కొండల్ రెడ్డి,రామాంజనేయులు, మల్లేష్, అంగన్‌వాడీ టీచర్ అనంతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ

**యాచారం, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామ అభివృద్ధికి వెన్నంటి ఉంటానని బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను సాయశక్తులా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఆర్చి, శాలివాహన వినాయక మండప నిర్మాణానికి భూమి పూజ నిర వ్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉదయశ్రీ, ఉపసర్పంచ్ మూడేడ్ల గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు కొండాపురం నాగరాజు, అనిత, ఉమా, దయాకర్, రాధిక, రామనాథం, శోభ, గ్రామస్తులు పాల్గొన్నారు.


భూమి పూజ కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు

## నేత్రదానం పట్ల అవగాహన కల్పించాలి

### -తహసీల్దార్ పాండునాయక్

**ఆమనగల్లు, ఆగస్టు16, ప్రభాతవార్త:**

మరణానంతరం చేసే నేత్రదానంతో ఇద్దరు అంధుల జీవితాలలో వెలుగులు నింపవచ్చని ఆమనగల్లు తహశీల్దార్ పాండునాయక్ తెలిపారు. నేత్రదానం పట్ల సమాజంలో నెలకొన్న అపోహాలు విడనాడేందుకు ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలని, అందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఉమ్మడి భాగస్వామ్యంతో ఆమనగల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి తహశీల్దారు పాండునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కంటి వైద్య నిపుణులు మెండెం చంద్రశేఖర్ శిబిరానికి హాజరైన 65మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 28 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. స్వచ్ఛంధ సంస్థల సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ నటరాజ్ యాదయ్యగుప్త, సంయుక్త కార్యదర్శి ఎంగలి బాలకృష్ణ, పిఆర్‌ఓ పాష, సభ్యులు కొర్వి వెంకటయ్య, శేఖర్, ఆరిఫ్ తదితరులు ఉన్నారు.



కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్ పాండునాయక్

## టిఆర్‌ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, అందుకే దాడులు చేయిస్తున్నారని స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు దాదె మహేష్ ఆధ్వర్యంలో షాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో పెరుగుతున్న ఆధరణ, మద్దతును చూసి ఓర్వలేక టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కిరాయి గుండాలతో పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేసి పార్టీ నాయకులను, కార్యకర్తలను విచక్షణారహితంగా కొట్టి గాయపర్చడం దారుణమన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో టీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, నాయకులు శ్రీశైలం, ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, సంజీవ, మల్లిఖార్జున్, గోవర్దన్, బాలయ్య, విష్ణు, విక్రమ్, శ్రీశైలం, అంతయ్య, రవీందర్, అంజయ్య, రాకేష్, స్వామి తదితరులు ఉన్నారు.

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, ఆగస్టు 16, (ప్రభాతవార్త) :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రలో టీఆర్‌ఎస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా షాద్‌నగర్ బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని ముఖ్యకూడలీలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.... ఎంతో శాంతియుతంగా జరుగుతున్న ప్రజాసంగ్రామ యాత్రలో టీఆర్‌ఎస్ కుట్రపూరితంగా వ్యవహరించి టీఆర్‌ఎస్ కార్యకర్తలతో దాడి చేయించడం సిగ్గుచేటని, ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజెపీ సీనియర్ నాయకులు బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వంశీకృష్ణ, ఎంకనోళ్ల వెంకటేష్, బోయ కురుమయ్య, మల్చారం మురళీ, హరీష్, శ్రీనివాస్‌చారి, శ్రీకాంత్‌యాదవ్, హన్మంత్, మణికంఠ, శివకృష్ణ, మోహన్‌సింగ్, లష్కర్‌నాయక్, దోడల వెంకటేష్, సుధాకర్‌అప్ప, నర్సింహా యాదవ్, అగ్గి ప్రవీన్, బోయ ఆశోక్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర ప్రభుత ్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు



కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీజేపీ నాయకులు

## మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గీతాలాపన

**మేడ్చల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**

మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి రజిత రాజ మల్లారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలా పన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శైలజ విజయనందరెడ్డి, వైస్ ఎంపిపి వెంక టేష్, సీపీసీఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, ఎంపిడీవో రమా దేవి, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి తదితరులు పా ల్గొన్నారు.


మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన జాతీయ గీతాలాపన

# సిఎం సభ చప్పగా అయ్యింది

**-సిఎం పర్యటనతో వికారాబాద్‌కు ఒరిగిందేమి లేదు..**
**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఆగష్టు 17, ప్రభాతవార్త :**
ఏ జిల్లాకు పోయినా..సీఎం కేసీఆర్ వరాలు కురిపిస్తారని, వికారాబాద్ జిల్లాకు వస్తే మాత్రం ఎలాంటి నిధులు కెటాయించలేరని, సీఎం పర్యటనతో వికారాబాద్‌కు ఒరిగిందేమి లేదని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ దుయ్య బట్టారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ సభ సప్పగా అనిపించిందని, ప్రధాని మోడీని తిట్టేందుకు..వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ ఇంట్లో చాయ్ తాగేందుకు కేసీఆర్ వచ్చారా అని చమత్కరించారు. కేసీఆర్ టోపీ పెట్టుకుని ఎక్కడ పర్యటించినా అక్కడి ప్రజలకు టోపీ పెడతారని, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు సైతం టోపీ పెట్టారని అన్నారు. సీఎం ప్రసంగంలో వికారాబాద్ జిల్లా ఇచ్చానని అనడం సరైంది కాదని, వికారాబాద్ జిల్లాను కొట్లాడి తెచ్చుకున్నామని స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు మోడీ కి ఏం సంబంధం అని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టు కోసం 7 కోట్ల రూపాయలతో సర్వే చేయించానని, జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా మమదాబాద్‌కు తీసుకువస్తే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేదని అన్నారు. ఓర్వలేక పాలమూరు -రంగారెడ్డి డిజైన్ మార్చి వికారాబాద్ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ ఎమ్మెల్యే ఉన్నందునే సీఎం కేసీఆర్ వికారాబాద్ నియోజకవర్గానికి నిధులు ఇవ్వలేరని దుయ్యబట్టారు. వికారాబాద్‌కు రింగు రోడ్డు లేక ఎన్నో ఏండ్లుగా ఇబ్బంది పడుతున్నారని కనీసం రింగు రోడ్డు కోసమైన స్థానిక ఎమ్మెల్యే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనంతగిరిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూ.225 కోట్లతో పర్యాటక అభివృద్ధికి మంజూరు చేసి, అప్పట్లో రూ.25 కోట్లతో హరిత రిసార్టును నిర్మించడం జరిగిందని, ఇప్పటికీ పర్యాటక రంగ అభివృద్ధి ఇంకా రూ.200 కోట్లు కి ఆ జీవో కింద ఇవ్వవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్‌ను బిచ్చగాళ్ళ జిల్లాగా మార్చేందుకే మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి నయోజకవర్గాలను విలీనం చేయలేరని విమర్శించారు. దానికి తోడు సీఎం కేసీఆర్ సైతం వికారాబాద్‌పై కక్షగట్టినట్లు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, అద్వానం ఎమ్మెల్యే ఆనంద్ గెలిపొందినప్పుడే అభివృద్ధిలో వికారాబాద్ 20 ఏండ్లు వెనక్కు వెళ్ళిందని మండిపడ్డారు. పూడూరు పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, సీఎం పర్యటనలో భాగంగా తమతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారని, దాదాపు 15 గంటల పాటు పోలీస్‌స్టేషన్‌లో ఉంచిన బాధ అనిపించలేదని, సీఎం నోట రూపాయి కూడా కెటాయించలేదనే వార్త వినగానే చాలా బాధ అనిపించిందని అన్నారు. ఇప్పటికైన స్థానిక టీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు వారి వ్యవహార శైలి మార్చుకుని ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నారెడ్డి, నర్సిములు, దుద్యాల లక్ష్మణ్, జాఫర్, పెండ్యాల అనంతయ్య, నాయకులు రఘుపతిరెడ్డి, శ్రీనివాస్, రవిశంకర్ తదితరులు ఉన్నారు.

## దేశ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

**-ఎస్ఐ అబ్దుల్ రవూఫ్**



మాట్లాడుతున్న ఎస్ఐ రవూఫ్

**పెద్దేముల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
దేశ స్వాతంత్రం కోసం అమరులైన మహనుభావులను స్మరిస్తు వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు దేశ సేవకు పునరంకితం కావాలని పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ పిలుపునిచ్చారు. 75 వసంతాల ఆజాదీ కా మహోత్సవంలో భాగంగా బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌ నేశ్వర్‌చారీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల, జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులచే ప్రధాన వీధుల గుండా జాతీయజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవూఫ్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అమరులైన వీరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. విద్యార్థులు దేశం కోసం మంచి లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. కళాశాల జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అమరులైన తిలక్, నేతాజీ ఇంకా ఎందరో మహనుభావులను గుర్తుచేసుకోవలసిన సమయం ఇదని అన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏబివిపి అధ్యక్షులు యాదయ్యగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది హన్మంతురెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
ఇటివల అనారోగ్యంతో మృతిచెందిన పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది హన్మంతురెడ్డికి బుదవారం ఎంఎల్‌సి మహేందర్‌రెడ్డి నివాళులు అర్పించారు. హన్మంతురెడ్డి కుమారుడు శ్రీనాథ్‌రెడ్డిని ఓదారుస్తు మనోధైర్యం కల్పించారు. హన్మంతురెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అంతకు ముందు గ్రామానికి చెందిన యాలటి రాములు నూతన గృహప్రవేశానికి ఎంఎల్‌సి హాజరయ్యారు. ఎంఎల్‌సి వెంట పెద్దేముల్ సోసైటి చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బలవంతురెడ్డి, మంబాపూర్ యంపిటిసి వై.శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రకాశం, తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రీడోత్సవాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్, తదితరులు

**షాద్‌నగర్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :**
స్వతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ మున్సిపల్ పరిది లోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలను షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ బుధవారం ప్రారంభించారు. ఈ క్రీడోత్సవాల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాలలకు సంబంధించిన పాఠశాలల క్రీడాకారులు పాల్గొనడానికి వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు సహితం ఎంతో అవసరమని అన్నారు. క్రీడలు చిన్నారుల్లో చురుకుదనాన్ని, శరీరధారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం ప్రతి ఒక్కరు క్రీడల్లో గొప్పగా రాణించాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నవీన్‌కుమార్, ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, కొత్తూరు ఎంపీడీఓ శరత్‌చంద్రబాబు, వినయ్‌కుమార్, కౌన్సిలర్ బచ్చలి నరసింహా, ప్రతాప్‌రెడ్డి, జీటీ శ్రీనివాస్, సర్వర్‌పాష, టీఆర్ఎస్ నాయకులు యుగంధర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్ వాసికి జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 130వ ర్యాంక్**

**షాద్‌నగర్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలం దేవునిబండతాండ గ్రామ సర్పంచి కేతావత్ మధులత మోహన్ దంపతుల కుమారుడు కేతావత్ మన్మోహన్ నాయక్ జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 130వ ర్యాకు సాధించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, మేధావులు, పలువురు గ్రామస్థులు మన్మోహన్‌ను అభినందించారు. అనంతరం సర్పంచి కేతావత్ మధులతమోహన్ మాట్లాడుతూ... ఎంతో కష్టపడి చదువుతున్న మా కుమారుడు ఆల్ ఇండియా స్థాయిలో 130వ ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉందని, ఇలానే చదువుతూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాక్షించారు.

## సూపరిండెంట్‌ను సన్మానించిన బిసి సంఘం నేతలు

**తాండూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవిశం కర్‌ను బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు నిరంతరం పర్యవేక్షణలో ఉంటు రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కృషి చేయడంపై తాండూరు నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సూపరిండెంట్ రవిశంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పోరేట్‌కు ధీటుగా వైద్యసేవలు అందిస్తున్న సూపరిండెంట్‌తో పాటు వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులు, సిబ్బంది కృషి వల్ల జిల్లా ఆసుపత్రికి కాయకల్ప అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ముందు ముందు కూడ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్, నియోజకవర్గ బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, నాయకులు గడ్డం వెంకటేష్, చంద్ర శేఖర్, గుండు, సయ్యద్ మున్నా, సోనీ, బస్వరాజ్ పాల్గొన్నారు.




సూపరిండెంట్‌ను సన్మానిస్తున్న బీసీ సంఘం నేతలు

# అభివృద్ధి కోసం నిలదీస్తాం .!

**- పోలీసు కేసులకు భయపడేది లేదు**
**- రాబోయేదీ బిజెపి ప్రభుత్వం**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు.

**తాండూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :**
తాండూరు ప్రాంత అభివృద్ధి కోసం ప్రజల పక్షాన నిదీస్తామని బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్ పెర్కొన్నారు. బుధవారం తాండూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ పర్యటనను అడ్డుకున్న బిజేపీ, బిజేవైఎం కార్యకర్తలపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో సీఎం కేసిఆర్ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మెడికల్ కళాశాలతో పాటు, కంది బోర్డును ఏర్పాటు చేస్తామని తాండూరు ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగసభలో కూడ ఇచ్చిన హామీలపై ఎలాంటి చర్చ లేకపోవడం ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి లేకపోవడమే అని అన్నారు. సీఎం పర్యటనను అడ్డుకుంటామని ముందే ప్రకటించామని తెలిపారు. ఇచ్చిన హామీలను గుర్తు చేసేందకు సీఎం పర్యటనను అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. సీఎం పర్యటనను అడ్డుకున్న నాయకులను పోలీసులు విచక్షణారహితంగా కొట్టడం దారుణమని అన్నారు. పోలీసుల దుశ్చర్యలకు బయపడేదన్నారు. రాబోయేదీ బిజేపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. బిజేపీ అంటేనే సీఎం కేసీఆర్‌కు భయం పట్టుకుందని, అందుకే పోలీసులతో దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ చేస్తున్న మోసాలను ఎండగట్టి ప్రజల ముందు దోషిగా నిలబెడుతామని అన్నారు. తాండూరు ప్రాంత అభివృద్దికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సీఎం పర్యటనను అడ్డుకొని గాయాలపాలైన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, నాయకులు పూజారీ పాండు, సందీప్, కిరణ్, రమేష్, విక్రమ్‌రెడ్డి, అభిలాష్, మహేష్, హరీష్, అబ్బాస్, అనిల్‌రెడ్డి, సాయికుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల గ్రామ కార్యదర్శిపై దాడి

**శంషాబాద్ ఆగస్టు17,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామపంచాయతీ కార్యదర్శి శశిధర్ రెడ్డిపై ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం గ్రామ శివారులలో జరిగింది పాలమాకుల గ్రామ శివారు ప్రాంతంలో కస్తూర్బా పాఠశాలతో పాటు గురుకుల పాఠశాల ఉన్నాయి. అక్కడ దాదాపు 200మంది విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది, ఉంటారు. గత నెల రోజులుగా కుకుస్తున్న భారీ వర్షాలతో ఈ పాఠశాలల ఆవరణలోకి మురికి నీరు వస్తున్నది పాఠశాల సమీపంలో నుండి ఉన్న కాల్వ మూసుకుపోవడంతో గ్రామంలోని మురికి నీరు ఈ రెండు పాఠశాలలో ఆవరణలోకి చేరుతున్నది ఇటీవల వర్షపు నీటి ప్రవాహంతో పాటు మురికి నీరు విపరీతంగా రావడంతో పాఠశాలలోని కిచెన్ సగభాగం మునిగిపోయింది. దీనితో సంబంధిత ఉపాధ్యాయులు, అధికారులు గ్రామపంచాయతీ అధికారులను కలిసి కాలువ శుభ్రం చేసి పాఠశాలలోనికి మురికి రాకుండా చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనితో గ్రామ సర్పంచ్ పంతంగి సుష్మా రాజభూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శి శశిధర్ రెడ్డి బుధవారం ఉదయం జెసిబి వాహనాన్ని తీసుకొని వెళ్లి కాలువలో పూడిక తీస్తున్నారు. పక్కనే పొలం ఉన్న కోటేశ్వర రావు అనే వ్యక్తి కాల్వ తీయకుండా అడ్డుకున్నాడు. దీనితో ఇద్దరు మధ్య మాట మాట పెరిగింది. ఇది 200మంది విద్యార్థులకు హాని కలిగిస్తున్నందున కాల్వ పూడిక తీస్తున్నట్లు గ్రామ కార్యదర్శి తెలిపినప్పటికి వినిపించుకోకుండా కోటేశ్వర్ రావు అతనిపై చేయి చేసుకున్నాడు. దీనితో గ్రామ కార్యదర్శి వెళ్లి శంషాబాద్ రూరల్ పోలిస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై సత్యకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆందోళనకు దిగిన కార్యదర్శులు విధి నిర్వహణలో ఉన్న గ్రామ కార్యదర్శి పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రంగారెడ్డి జిల్లా గ్రామ కార్యదర్శిల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలమాకుల గ్రామంలో 200మంది విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన సమస్యను పరిష్కరించడానికి వెళ్లిన కార్యదర్శిపై దాడి చేయడం ఏమాత్రం సమంజసం కాదని ఏదైన సమస్య ఉంటే పై అధికారులకు కానీ గ్రామ పంచాయతీలో గాని ఫిర్యాదు చేయాలని దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. మండల పంచాయతీ అధికారి సుజాత గ్రామపంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ నరసింహ ,జితేందర్ రెడ్డి, శ్రీకాంత్, రవికాంత్, ప్రదీప్, నాగేష్, రాజేందర్ రెడ్డి, సురేందర్ ,హనుమంతు, భాస్కర్ ,తదితరులు ఎస్సై సత్య కుమార్‌ను కలిసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**ఇది సరైన చర్య కాదు :** సర్పంచ్ విధి నిర్వహణలో ఉన్న గ్రామపంచాయతీ కార్య దర్శిపై బూతు మాటలు తిడుతూ దాడి చేయడం సరైన చర్య కాదని గ్రామ సర్పంచ్ సుష్మరాజగోపాల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మురుగు నీటి కాలువను శుభ్రం చేయడానికి వెళ్లిన కార్యదర్శిపై దాడి చేయడం ఏమాత్రం సమంజసం కాదని ఆమె పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యం ఎండగడితే... దాడులు చేయిస్తారా?

**- బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి**



బండి సంజయ్‌ను కలిసిన షాద్‌నగర్ బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, ఆగస్టు 17, (ప్రభాతవార్త) :**
బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం రాత్రి పాదయాత్రలో పాల్గొని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌కు షాద్‌నగర్ బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, దేవల్లి అశోక్‌గౌడ్, డాక్టర్ విజయ్‌కుమార్, వంశీకృష్ణ తదితరులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ప్రజా సంగ్రామ యాత్రపై టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మా బీజేపీ నాయకులతో, కార్యకర్తలతో శాంతియుతంగా జరుగుతున్న యాత్రపై విచక్షణ రహితంగా తలలు పగిలేలా దాడి చేయడం యాత్రకు వస్తున్న మహిళల నాయకుల కారు అద్దాలు ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడటం పిరికిపందల చర్య అని మండిపడ్డారు. పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలానికి చేరుకున్న సందర్భంగా దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొంటూ అక్కడి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకరరావు, ముఖ్యమంత్రి కనుసన్నుల్లో దాడి జరిగిందని, బీజేపీ యాత్రపై దాడి చేస్తారని ముందస్తుగా పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ దాడిని అడ్డుకోకుండా పోలీసులు కేసీఆర్‌కు కొమ్ము కాస్తున్నారని ఆయన విమర్శించారు. ముందస్తు చర్యలు తీసుకోవడంలో వరంగల్ సీపీ పూర్తిగా విఫలమయ్యారని, రాష్ట్ర వ్యాప్తముగా శాంతి భద్రతలు కల్పించడంలో పోలీసులు చోద్యం చూస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వం కొన్ని మాసాలు మాత్రమే అధికారంలో ఉంటుందని, రాబోయే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వామే అని ప్రజాస్వామ్య బద్ధంగా శాంతి భద్రతలు కాపాడే విధంగా పోలీసులు పనిచేయాలని అన్నారు బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతను ప్రజలకు తెలియజేసి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు బీజేపీ పోరాటం ఆగదని రాష్ట్రంలో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. బండి సంజయ్ యాత్రకు తరలి వెళ్లిన వారిలో ఎంకనోళ్ల వెంకటేష్, బోయ కుర్మయ్య, హరీష్‌ముదిరాజ్, దొడల వెంకటేష్, శ్రీకాంత్‌యాదవ్, హన్మంత్, శ్రీనివాస్‌చారి, వినోద్, సురేష్‌గౌడ్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న జయంతిని విజయవంతం చేయండి



**తలకొండపల్లి ఆగస్టు 17,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలోని సర్దార్ స్వరాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గురువారం నిర్వహించే జయంతిని జయప్రదం చేయాలని తలకొండపల్లి ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బాల కుమార్ గౌడ్ లు తెలిపారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దళిత బహుజనులకు ఆదర్శంగా నిలిచి ఎన్నో పోరాటాలు చేశాడని మండలంలోని గౌడ కులస్తులు కాకుండా దళిత బహుజ నులు అందరూ అతని జయంతిని విజయవంతం చేసేందుకు మండల కేం ద్రానికి తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలగౌడ సంఘం అధికార ప్రతినిధి విష్ణు గౌడ్, విజయ్ గౌడ్, సురేందర్ గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలకన్నా రక్తదానం మిన్నా : సర్పంచ్

**పూడూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :** అన్ని దానాలకన్నా రక్తదానం మిన్నా అని సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్ పేర్కొన్నారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం దేవనోనిగూడెం యువత అద్వర్యంలో పూడూరు మండలం పరిధిలోని దేవనోనిగూడ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మహారక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశానికి యువత వెన్నెముకలాంటి వారని, వారు సమాజాభివృద్ధిలో ముందుండాల్సి న అవసరం ఉందన్నారు. పేగుబంధం కన్నా రక్తదానం గొప్పదని, రక్తదానం ఇచ్చిన వారికి ఎల్లప్పుడు సంఘంలో మంచి గుర్తింపు ఉంటుందని వివరించారు. రక్తదానం చేసిన యువకులను అభినందించారు. వాద్దేవీ హాస్పిటల్ పరిగివారు రక్తం సేకరించిన ఈ కార్యక్రమంలో దేవనోనిగూడ గ్రామ యువకులు ఎం పాండు, ప్రశాంత్, మధు, సురేష్, సుధాకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



దేవనోనిగూడలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్, యువజన సంఘాల నాయకులు తదితరులు

## యువత గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**మొయినాబాద్ 17, ప్రభాతవార్త :**
యువత గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని హిమయత్‌నగర్ గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షురాలు ముదిగొండ మంజుల రవి యాదవ్ అన్నారు. మండలంలోని హిమయత్‌నగర్ గ్రామంలోని మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్, మైనార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి బుధవారం ఎన్నికలు నిర్వహించారు. మైనార్టీ సంఘం ఎన్నికల్లో అబ్దుల్ రజాక్ అనే వ్యక్తి 2 ఓట్ల తేడాతో కరీం పై గెలుపొందాడు, సమావేశానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన మంజుల రవియాదవ్ గెలుపొందిన అబ్దుల్ రజాక్‌ను అభినందించి సన్మానం చేశారు. అనంతరం మంజుల రవియాదవన మాట్లాడుతూ సమాజానికి మంచి చేయడానికి ఎన్నికలు, వాటిలో గెలుపోటములు సహజమేనన్నారు, యువకులందరు గ్రామాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. యువకులు రోజు వ్యాయమాలు చేసి శరీర క్రిడా మనిషికి ఉల్లాసాన్నిస్తుందని తెలిపారు, అన్నింటికంటే ఆరోగ్యమే మహ భాగ్యమన్నారు, గ్రామంలోని ఉన్నటువంటి యువజన సంఘాలు ఐక్యంగా ఉండి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలువాలన్నారు, అదేవిధంగా ఉపాధ్యక్షుడు గా ఎన్నికైన జెలానిని సన్మానించారు, గ్రామంలోని వివిధ సంఘాల నాయకులు మైనార్టీ నూతన కార్యవర్గాన్ని సన్మానించారు,

## సూరి 114వ సారి రక్తదానం



స్వతంత్రభారత వజ్రోత్సవాల్లో రక్తదానం చేస్తున్న సూర్యనారాయణ

**ఘట్‌కేసర్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**
సామాజిక కార్యకర్త బొట్టు సూరి బుధవారం 114వ సారి రక్తదానం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కాలనీకి చెందిన శిష్టా సూర్యనారాయణరావుకు సమాజంలో రక్తదాతగా గుర్తింపు ఉంది. స్వతంత్రభారత వజ్రోత్సవాలలో భాగంగా పీర్జాదీగూడ మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్‌డిపో వద్ద నిర్వహించిన మెగా రక్తదాన శిభిరంలో సూరి 114వ సారి రక్తదానం చేశారు. ఈసందర్భంగా పిఎంసీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ కౌడె పోచయ్య తదితరులు ఆయన శాలువాతో సన్మానించి అభినందించారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చని మేయర్ పేర్కొన్నారు.

## పెద్దమంగళారం గ్రామంలో వాలిబాల్ టోర్నమెంట్



**మొయినాబాద్ అగస్టు 17, ప్రభాతవార్త :**
75వ స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్దమంగళారం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు, టోర్నమెంట్‌లో మండలం నుండి దాదాపు 25 వాలీబాల్ టీమ్‌లు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి స్పాన్సరర్ లు పాటి జగన్‌మోహన్ రెడ్డి మరియు షేరిగాడి బెంజుమేన్ ఇద్దరు ఈ టోర్నమెంట్ కు ఆర్థిక సహయ సహకారాలు అందించి ప్రోత్సహించారు. విజేతలుగా చందానగర్ టీమ్ రన్నర్‌గా కాశీంబౌలి గ్రామం నిలిచారు. విన్నర్ టీమ్‌కు 20వేల రూపాయలు బహుమతిగా, రన్నర్ టీమ్‌కు 10వేలు బౌమతిగా అందించారు, ఈ కార్యక్రమానికి అన్ని రకాలుగా అందుబాటులో ఉండి నడిపించిన బెంజ్‌మేన్‌ను ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమానికి ఆర్దికంగా సహకరించిన పాటి జెగన్‌మోహన్ రెడ్డిని షేరిగాడి బెంజుమేన్‌లను, ఆర్గనైజర్స్ జంగం యాదగిరి, నవీన్, చంటి, శ్రీకాంత్, దన్‌రాజ్, ఉపేందర్, అరుణ్, శ్రీకాంత్ ప్రతేకంగా వారికి పూలమాలలు వేసి సన్మానించి, మెమోంట్‌తో అందజేసారు, ఇలాంటి సహయ సహకారాలు ఎల్లప్పుడు మాకు అందించాలని ఆర్గనైజర్స్ కోరగా పాటి జెగన్‌మోహన్ రెడ్డి, బెంజుమెన్ తప్పకుండా మా సహయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

## మంత్రిని కలిసిన వైస్ చైర్మన్ తోట

**ఆమనగల్లు, ఆగస్టు17, ప్రభాతవార్త:** ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. భారత వజ్రోత్సవాల సంధర్బంగా మహేశ్వరం పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జడ్పి చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డిని తోటి గిరియాదవ్ కలుసుకున్నారు. ఆమనగల్లు మండలంలోని పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రిని కలుసుకున్న వారిలో కోట్ల వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, కమటం వెంకటయ్య, టిల్లు తదితరులు ఉన్నారు.



మహేశ్వరం పట్టణంలో మంత్రి సబితమ్మను కలుసుకున్న వైస్ చైర్మన్ తోట గిరియాదవ్